


# ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు
# తప్పకుండా పాటించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి
- ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్‌లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- హెచ్ఎంఎస్, వైద్య ఖర్చుల నియంత్రణ, పిసిపిఎన్‌డిటి, ఇతర యాక్ట్‌లపై ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 20:** ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఒకే చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్దతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటి సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హోమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీ లలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ., స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్థాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# నవభూమి
## జిల్లా అనుబంధం
21 ఆగస్టు,2025 గురువారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


# సమయ పాలన పాటించని
# పంచాయతీ కార్యదర్శులు

- పట్టణాలు నుండి రాక పోకలు
- లోపించిన పారిశుద్యం
- ఎక్కడ చల్లని బ్లీచింగ్ పౌడర్
- వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు
- నకిలీ సెల్ఫీలతో హాజరు నమోదు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం పంచాయతీ కార్యదర్శులకు పండుగ



**గుండాల ఆగస్టు 20 నవభూమి:** గుండాల మండలంలో 11 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తు పంచాయతీలలో పారుశుధ్యాన్ని పడుకోబెడుతున్నారని ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సమయ పాలన పాటించని పంచాయతీ కార్యదర్శులపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది కార్యదర్శులు పట్టణాల నుండి రాకపోకలు కొనసాగిస్తూ నెలకు కోవలం రెండు మూడు రోజులు వస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది కార్యదర్శులు గ్రామాలకు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియడం లేదని, సమయపాలన పాటించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. సర్పంచ్ పదవీ కాలం అయిపోయిన తరువాత పంచాయతీ కార్యదర్శులకు పూర్తి బాధ్యతలు, పంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమించారు. ప్రజాప్రతినిధులు లేక పోయే సరికి ఇష్టానుసారంగా వ్యహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వర్షకాలంలో గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ రోడ్ల వెంట చల్లాలి. సైడ్ కాలువలు పరిశుభ్రం చేయాల్సి ఉంటుంది. ఇవేమి కార్యక్రమాలు జరగటం లేదని ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. చాలా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో సమస్యలుంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కార్యదర్శులు అందుబాటులో లేకపోవడంతో, అభివృద్ధి పనులు కూడా ఆలస్యం అవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సరిగ్గా నిర్వర్తించడం లేదని గ్రామస్తులు అంటున్నారు. డిజిటల్ హాజరులోనూ లోపాలు ఉన్నట్టు తెలుస్తుంది. ఇటీవల జిల్లా కలెక్టర్ గుండాల మండలంలో కొంతమంది కార్యదర్శులు నూ సస్పెండ్ చేశారు. పంచాయతీ రాజ్ యాప్‌లో సెల్ఫీలతో హాజరు నమోదు చేసుకునే విధానంలో కూడా కొందరు కార్యదర్శులు నకిలీ హాజరు వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారుల దృష్టికి గ్రామస్తులు ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ, సమస్య పరిష్కారం కావడం లేదని తెలుస్తోంది. గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని, గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నారు.

# గోదారి వరదకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు






**భద్రాచలం ఆగస్టు 20 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం లోని గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున వరద ముంపునకు గురి అయ్యే ప్రాంతాలలోని సమస్యలు తెలియజేయడానికి ఐటీడీఏ కార్యాలయంలో భారీ వర్షాలు, వరదలు 2025 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. గిరిజన గ్రామాలలోని వరద ముంపునకు గురయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని, అలాగే గ్రామాలలోని వరదల ముంపు ప్రాంతమునకు సంబంధించిన ప్రజలు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743-232444, మరియు 7981219425 వరదల కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలకు హాజరైన ఇల్లెందు నాయకులు









**ఇల్లెందు ఆగస్టు 20 నవభూమి ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహసభలు గాజుల రామారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 20వ తేదీ నుంచి 22 వరకు జరగుతున్న సందర్భంగా 20వ తేదీన ఘనంగా మహసభలు ప్రారంభమైనాయి. ఈ మహసభలకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 743 మంది ప్రతినిధులు హజరైనారు. ఈ మహసభలకు ఇల్లందు డివిజన్ నుంచి 9మంది పతినిధులుగా హజరైనారు. ఈ మహసభలో తొలుత పతాకావిష్కరణ జరుపుకొని అమరవీరులకు నివాళు లు అర్పించారు. ఈ మహసభలో ఇల్లందు డివిజన్ నాయకులు రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిరియాల రంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, మండల కార్యదర్శి బోప్పిశెట్టి సత్యనారాయణ, గుగులోత్ రాంచందర్, బొల్లి కొమరయ్య, కమటం చంద్ర తదితరులు పాల్గొన్నారు

# రావూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**గార్ల, నవభూమి, ఆగస్టు 20:** అణగారిన వర్గాల ప్రజలు, గిరిజన ప్రాంత సమస్యలపై అలుపెరుగని పోరాటాలు సాగిస్తూ పెత్తందార్లకు కంటి మీద కునుకు లేకుండా చేసి అమరత్వం పొందిన సిపిఎం నాయకుడు ఇస్లావత్ రావూజీ సేవలు మరువలేనివని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి అన్నారు. గార్ల మండలం వెంకటాపురం చౌరస్తా లో ఉన్న రావూజీ స్థూపం వద్ద బుధవారం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు భాగం లోకేశ్వరరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ రావూజీ ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వర లింగం, వెంకటేశ్వర్లు, వీరస్వామి, గోవింద్, ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ, వశ్యా, తదితరులు పాల్గొన్నారు.



# వైరా రిజర్వాయర్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పర్యాటకుల అవసరాలు, బోటింగ్, వసతుల కల్పనలకు చర్యలు
- మత్స్యకారుల జీవనోపాధికి చేపలు అందించేందుకు చర్యలు చేపట్టాలి
- వైరా రిజర్వాయర్ పర్యటక ప్రాంతాలు పరిశీలించి, మత్స్య విత్తన క్షేత్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, అగస్టు 20:** పర్యాటక ప్రాంతాలలో మౌళిక వసతుల ఏర్పాటుతో, పర్యాటకంలో జిల్లాను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం వైరా కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను, బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. కావాల్సిన మౌళిక వసతుల ఏర్పాటు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మత్స్య విత్తన క్షేత్రం ను కలెక్టర్ అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు. మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బోటింగ్, కాటేజ్ గదులు, బిల్డింగ్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడం కోసం జిల్లాకు సంబంధించి మత్స్యకార సహకార సంఘాలు, వేల మంది సభ్యులందరికీ ఉపయోగపడే విధంగా చెరువులలో చేప పిల్లలు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్య శాఖ ఎడీ శివప్రసాద్, జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు, అధికారులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.









# ఆదివాసీలపై హత్యాకాండ ఆపాలి

## ■ 24న వరంగల్‌లో భారీ బహిరంగ సభ

**గుండాల ఆగస్టు 20 నవభూమి:** ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ ముందు కొమరం భీమ్ - అంబేద్కర్ విగ్రహాల వద్ద గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివాసి ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో- కన్వీనర్ మెంతెన సంజీవరావు లు పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ హక్కులు, కార్పోరేటీకరణ, ఆపరేషన్ కగార్ హత్యాకాండ, కాల్పుల విరమణ, పెసా తదితర ఆదివాసి చట్టాలు పరిరక్షించబడాలని, మావోయిస్టులు, నక్సలైట్ల పేరుతో ఆదివాసి జాతి హననానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ పాశవిక నిర్బంధానికి వ్యతిరేకంగా ఈనెల 24న వరంగల్ లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఆదివాసీ, ఇతర పీడిత ప్రజలు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీ సోరీ, మానవ హక్కుల కార్యకర్త, సామాజిక న్యాయవాది బేలబాటియా, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ నుండి జేవి చలపతిరావు, మాస్ లైన్ నుండి పోటు రంగారావు, జాన్ వెస్లీ (సిపిఎం) రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే, (సిపిఐ )రాష్ట్ర కార్యదర్శి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితర రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకత్వం పాల్గొని ప్రసంగించనున్నారని నాయకులు తెలిపారు. ఈ బహిరంగ సభ ప్రధానంగా మధ్య భారతంలో గల దండకారణ్య ప్రాంతంలోని ఆదివాసీల హననానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఎన్కౌంటర్ల పేరుతో అణిచివేస్తున్న ఆదివాసీల ఉద్యమకారుల జీవించే హక్కును రక్షించుకోవాలని, బస్టర్ లో ఏర్పాటు చేసిన వందలాది సాయుధ బలగాల



క్యాంపులను వెంటనే ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం విప్లవకారులతో శాంతి చర్చలను కొనసాగించాలని, తక్షణం కాల్పుల విరమణను ప్రకటించాలని, భారత రాజ్యాంగం ఆదివాసి లకు కల్పించబడిన హక్కులన్నింటినీ అమలు చేయాలని, 1996 పెసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం ఫిఫ్త్ షెడ్యూల్ లను రక్షించుకోవడానికి పోరాటం ద్వారానే సాధ్యపడుతుందని వక్తలు స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ, కమ్యూనిస్టు, వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామటెంకి అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అరెం నరేష్, మండల కార్యదర్శి, లాలు సారయ్య, వట్టం కన్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ, చింతా వెంకటేశ్వర్లు తుడుందెబ్బ భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, రమణ బాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షుడు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కోరం శాంతయ్య మండల కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈసం పాపారావు, న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం నుండి గుగులోతు రామచందర్, తెలంగాణ జనసమితి మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, కొడెం వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, పూణెం శ్రీను రాష్ట్ర ప్రచార కార్యదర్శి, చింత వెంకటేశ్వర్లు, ఏఐటిఎఫ్ నుండి ఈసం కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి పరిషిక రవి, ఏ ఎస్ పి నుండి పూణెం రమణబాబు, పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి సుగుణ రావు, కాంగ్రెస్ బసవయ్య, ముత్తయ్య, రమేష్ మేక సారయ్య, గొగ్గిల సాంబశివరావు, అరెం రామారావు, తదితరులు పాల్గొన్నారు

## గార్లలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**గార్ల, నవభూమి, ఆగస్టు 20:** దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వేర్వేరు గా బుధవారం గార్ల లో ఘనంగా నిర్వహించారు. ఒక వర్గం సీతంపేట రోడ్డులో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, మరో వర్గం స్థానిక నెహ్రూ సెంటర్ లో రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, భూక్యా అశోక్, ఎడ్ల అప్పయ్య, గుగులోతు శ్రీను, రమేష్, హాతిరాం, షేక్ యాకుబ్ పాష, సుందర్, బాబు లాల్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌ను కలిసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఆగస్టు 20:** బుధవారం ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కలిసి నియోజకవర్గ పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేసి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఆయన వెంట పలువురు నియోజక నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

### పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**భద్రాచలం ఆగస్టు 20 నవభూమి ప్రతినిధి:** స్థానిక కూనవరం రోడ్డు లోని సాయిబాబా టెంపుల్ దగ్గర ఉన్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ టెలికాం రంగంలోనూ ఐటీ రంగంలో విప్లమాత్మక నూతన వరవడి సృష్టించారని ఆయన దేశ ప్రజలకు చేసిన సేవలు మరుపురానివని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

# ఆశల వేతనాలను విడుదల చేయాలి

■ సుబ్లేడు ప్రభుత్వ ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ వసుంధరకు వినతి పత్రం అందిస్తున్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వశపొంగు వీరన్న ఆశావర్కర్ల బృందం





**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 19** మండలంలోని ఆశవర్కర్ల సమస్య పరిష్కారం కోసం ఆశావర్కర్స్ యూనియన్ అనుబంధం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య ఆసుపత్రి కేంద్రం నందు ధర్నా నిర్వహించి ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ వసుంధరకు మంగళవారం ఆశావర్కర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది అనంతరం ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ వశపంగు వీరన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా మూడు సంవత్సరాల లెప్రసీ సర్వే బిల్లు ఇవ్వకుండా ఆశా వర్కర్ల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఆశ వర్కర్ల పనితీరును మెచ్చుకుంటూనే వారికి ఇచ్చిన వాగ్దానాల అమలుపరచటంలో కుచ్చుటోపి పెడుతుందని ఇది సరైన పద్ధతి కాదని దీనికి నిరసనగా ఆశ వర్కర్లందరూ రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాలకు సిద్ధమవుతున్నారు మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి సుబ్లేడ్ గ్రామం వద్ద హాస్పిటల్ ఎదురుగా ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు 25వ తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుంది. మరియు సెప్టెంబర్ 1.వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆశ వర్కర్లకు వేతనాలు ఇవ్వలేదని దీనివలన ఆశలు పనిచేయలేక కుటుంబ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని బాధపడుతున్నారని ఈ విషయాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వారికి ఇచ్చిన వాగ్దానాల మేరకు 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం కేటాయించాలని ఆశ వర్కర్ మరణిస్తే 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం ఏకకాలంలో చెల్లించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆశ వర్కర్లు భారీ ఎత్తున పోరాటాలు నిర్వహించి తమ హక్కులు సాధించుకోవడంలో వెనకాడబోమని ఈ సందర్భంగా ఆశా వర్కర్లందరూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మోటమర్రి నాగేంద్ర కూరపాటి లత తిమ్మిడి సైదమ్మ ఏ అరుణ దోమల సత్యవతి లక్ష్మి అరుణ బి.లీల పూలమ్మ స్వాతి పుష్పలత ఉమా లావణ్య సుకన్య సుజాత తదితరులు పాల్గొని ఆశాల ధర్నాల సభను జయప్రదం చేస్తూ పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలి

- ■ అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ■ భూముల సర్వే పూర్తి చేసి భూ సేకరణ నోటిఫికేషన్ జారీ
- ■ నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఆగస్టు 20:** నీటిపారుదల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి నీటి పారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలలో మొత్తం 3778 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1964 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశామని, మరో 1814 ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజి 14, 15 లోని పెండింగ్ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్యాకేజీ 13 సంబంధించి 167 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేశామని, సంబంధిత రైతులతో చర్చలు జరిపి సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ప్యాకేజీ 6 లో 667 ఎకరాల భూమి, ప్యాకేజీ 2 లోని 510 ఎకరాల భూమి ఎంజాయ్ మెంట్ సర్వే, మార్కింగ్ సమాంతరంగా జరగాలని, వీటిని నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసేందుకు టైం లైన్ పెట్టుకొని పని చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం భూ సేకరణ పూర్తి చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే, పబ్లిక్ నోటిఫికేషన్ జారీ, అవార్డు జారీ, భూముల బదలాయింపుకు నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ల్యాండ్ అక్విజిషన్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ షాజియా సుల్తానా, ఇరిగేషన్ అధికారులు, ఇన్ బి.అర్జున్ డిప్యూటీ ఈఈ కోటేశ్వర్ రావు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర గ్యాంగ్ రేప్ కేసు నిందితుడి అరెస్ట్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (నవభూమి ప్రతినిధి):** గ్యాంగ్ రేప్ కేసులో పెరోల్‌పై బయటికి వచ్చి 11 ఏళ్లుగా పోలీసుల కన్నుగప్పి తిరుగుతున్న నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కడు. గత 2006 లో గుజరాత్ రాష్ట్రంలో బచ్చావ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాంగ్ రేప్ నిందితుడుగా ఉన్న సికిందర్ రహమతుల్లా 2014 వరకు జైలు శిక్ష అనుభవించాడు. 2014 లో పెరోల్‌పై బయటికి వచ్చి పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. దాదాపు 11 సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్న నిందితుడి జాడ తెలుసుకొని గుజరాత్ పోలీసులు రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పోలీస్ స్టేషన్ సిఐ మధుకు నిందితుడి గురించి వివరాలు తెలిపారు. సంబంధిత ఆధారాలతో సీఐ మధు తన సిబ్బందితో కలిసి కేవలం 10 నిమిషాలలో నిందితుడు ఆచూకీ తెలుసుకొని నిందితున్ని అదుపులోకి తీసుకొని గుజరాత్ పోలీసులకు అప్పగించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు







**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 21–** తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోల్ తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్.కరీం.సయ్యద్ మదర్ .మాజీ సర్పంచ్ బాణోత్ అనిల్. సయ్యద్ మదర్ (రియల్ ఎస్టేట్ ) .షేక్. నజీర్ .సయ్యద్. కరీం.షేక్. యాకుబ్ .షేక్.సైదా. మొహమ్మద్ వలి. మొహమ్మద్. కరీం అలీ. షేక్. మదర్. సయ్యద్ అక్రమ్. షేక్. నగులుమీరా. జింకలగుడెం గ్రామస్తులు పాల్గొన్నారు

## వినాయక చవితికి పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి



**తల్లాడ , నవభూమి, ఆగష్టు 20:** తల్లాడ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా వినాయక చవితి సందర్భంగా మీ గ్రామాల్లో నిర్వహించే వినాయకుడు ఉత్సవాల కమిటీ వారు తప్పనిసరిగా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని మరియు వినాయకుడు విగ్రహం పెట్టే వద్ద స్థలదాత అంగీకార పత్రము విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రములు పోలీస్ శాఖ వారికి అందించాలి. డీజే సౌండ్ లు అనుమతులు నిరాకరించి బడినవి. కావున ప్రజలందరూ గమనించి వెంటనే పైన తెలిపిన విధంగా పోలీసు వారిని సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము. ఎవరైనా శృతిమించి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని కావున ప్రజలందరూ గమనించగలరని . వెంకటకృష్ణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తల్లాడ ప్రజలకు తెలియజేశారు.

## లక్ష్మమ్మ ఎంక్లేవ్‌లో భూగర్భ డ్రైనేజీలు పనులు రూ.50 లక్షల వ్యయంతో ప్రారంభం, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 20 :** మచ్చ బొల్లారం డివిజన్లో నీ లక్ష్మమ్మ ఎంక్లేవ్ ఏ ఆర్ కే హెూమ్స్ ఎదురుగా మైనంపల్లి హనుమంతరావు సహకారంతో 50 లక్షల రూపాయల వ్యయంతో కూడిన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. బుధవారం కాలనీల అభివృద్ధిలో భాగంగా డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా చేసిన పిమ్మట అంతర్గత రోడ్లకు పనులు పూర్తి చేస్తామని ఆయన తెలియపరిచారు.

# పరిహారం పెంచాల్సిందే

- 80 శాతం ఉపాధి నిర్వాసితులకి చెందాలి
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి









**మణుగూరు ఆగస్టు 20 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ఓసి విస్తరణలో భాగంగా నిర్వాసితులు నిర్వాసిత రైతులకు నిర్దేశించిన రూ.22 లక్షల 50 వేలు కాకుండా పెంచి ఎకరాకు 30 లక్షల రూపాయలు పరిహారం ఇచ్చి రైతులకు న్యాయం చేసినట్లు అవుతుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. మణుగూరు ఓసి విస్తరణలో భాగంగా పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కోసం బుధవారం మణుగూరులోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియంలో నిర్వహించిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభను పర్యావరణ శాఖ ఈఈ రవీందర్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ లు ప్రారంభించగా మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ప్రాజెక్టు నివేదికను వినిపించారు. ఈ సందర్భంగా నిర్వాసితుల రైతులు నుంచి పర్యావరణ హితం కోసం సమస్యలను స్వీకరించేందుకు ప్రజల నుంచి వివరించేందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజల తరఫున మాట్లాడారు. భూ నిర్వాసితులు ఉపాధి కోల్పోతున్నందున వారి భుక్తి కోసం స్థానిక యువతకు ప్రధానంగా నిర్వాసిత యువతను దృష్టిలో పెట్టుకుని ఓబి కంపెనీలో 80% ఉద్యోగాలు వారికి చెందేలా అవకాశం కల్పిస్తూ సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభావిత గ్రామాలైన రాజుపేట, మణుగూరు విట్టల్ రావు నగర్, బాపనకుంట ప్రాంతాల్లో సింగరేణి బ్లాస్టింగ్ మూలంగా పలు ఇల్లు పగుళ్లు వచ్చి కూలిపోయే దశకు చేరుకున్నందున ఆ సమస్య పరిష్కారంపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. పరిహారం పెంపులో సాధ్యమైనంతవరకు సానుకూలత వ్యక్తం చేస్తే నిర్వాసితులకు న్యాయం జరిగినట్లు అవుతుందని పాయం స్పష్టం చేశారు. సింగరేణి మనుగడ ఒక సింగరేణి తోటే కాదని సింగరేణి బొగ్గు ఆధారిత పరిశ్రమలపై కూడా ఉందన్న విషయం గుర్తు చేశారు. మణుగూరు లోని నెలకొన్న బీటీపీఎస్ కర్మగారానికి నిరంతర బొగ్గు సరఫరా జరగాలంటే మణుగూరు ఓసి విస్తరణ తప్పనిసరి అన్న విషయాన్ని పరిగణలోకి తీసుకుంటున్న సింగరేణి సంస్థ నిర్వాసిత రైతుల పట్ల కూడా అదే రీతిని వ్యవహరిస్తే సమస్య సానుకూలంగా పరిష్కారం అవుతుందన్నారు. పర్యావరణాన్ని అనుమతులు ఇప్పటికే లభించినట్లేనని భూసేకరణ జరిగిన ప్రతిసారి రెవిన్యూ అసమర్థత వల్లే కొత్త కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని పలువురు వక్తలు స్థానిక సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు 2007లో ఓసి ప్రారంభమైతే అప్పుడు భూములు కోల్పోయిన రైతులకు కూడా ఇప్పటికీ పరిహార అందక పోవడం పట్ల పలువురు నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో మాట్లాడిన రైతులు రాజకీయ పార్టీలు సామాజికవేత్తలు రెవిన్యూ సమస్యని ప్రధానంగా వేదిక దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రయత్నించగా పర్యావరణ ప్రజాప్రతి సేకరణకు ఈ సమస్యలను ముడి పెట్టవద్దని సభ నిర్వహించిన అధికారులు వక్తలకు సూచన చేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన నిర్వాసిత రైతులు భూములు ఇవ్వడం వల్లే ఓసీలు ప్రారంభమవుతున్నందున కచ్చితంగా తమ అభ్యర్థనను స్వీకరించాల్సిందేనని స్పష్టం చేశారు. మొత్తం మీద నివేదికల సమర్పణ తోటే సగానికి పైగా కాలం వెళ్ళబుచ్చిన సింగరేణి యాజమాన్యం రైతు సమస్యల పట్ల ఎక్కడ సానుకూలతను వ్యక్తం చేస్తూ ఏ విధమైన స్పష్టమైన ప్రకటన ఈ సభలో ప్రకటించకపోవడం పట్ల సభకు హాజరైన ప్రభావిత గ్రామాల ప్రజలు నిర్వాసిత రైతులు నిరసన వ్యక్తం చేశారు. కేవలం రికార్డుల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది అని చెప్పడం కోసం మాత్రమే సభను నిర్వహించారు తప్ప ప్రభావిత గ్రామాల ప్రజలు అనుభవిస్తున్న బాధలకు ఎటువంటి పరిష్కారం చూపని విధంగా సభ ముగించి పర్యావరణ ప్రజాప్రతియ సేకరణ పూర్తయింది. ఇక ఓసి విస్తరణ ప్రారంభించడమే తరువాయి అన్నట్లుగా సభను ముగించారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు నిర్వాసిత గ్రామాల ప్రజలు ప్రభావిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు రాజీవ్ గాంధీ

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**బూర్గంపాడు ఆగస్టు 21 నవభూమి:** బూర్గంపాడు మండల కేంద్రంలో కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలోని బత్తుల నగరంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణసాగర్ మాజీ ఉపసర్పంచ్ సొందే గోవింద్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతారుడు, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణకర్త రాజీవ్ గాంధీ దేశ సౌభ్రాతృత్వం కాపాడేందుకు తన ప్రాణాలను అర్పించిన మహానీయుడు, నవభారత నిర్మాణ శిల్పి. ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన నాయకుడు. రాజీవ్ గాంధీ ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా



నిలిచిపోయారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి భాస్కర్, జిమిడి చరణ్, మర్మం వెంకటేష్ , జానీ తదితరులు పాల్గొన్నారు.

## మీనవోలులో నూతన విద్యుత్తు ట్రాన్స్ ఫారం ఏర్పాటు



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్ట్ 20:** మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో నూతన ముగా ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్స్ ఫారంను బుధవారం మధిర సబ్ డివిజన్ ఏడిఈ అనురాధ ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ అనూషతోకలిసి ప్రారంభించారు. మీనవో లు గ్రామంలో లోఓల్టేజీ సమస్య లేకుండా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వంనూతన ట్రాన్స్ ఫారం ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు .ప్రభుత్వం గ్రామాల్లో ఎటువంటి విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా నూతన ట్రాన్స్ ఫారంలను,కరెంటు లైన్లను,స్తంభాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.ఈ కార్య క్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీనాయకులు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మామునూరులో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు20 :** మండ ల పరిధిలోని మామునూరు గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డితో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు రాజీవ్ గాంధీ దేశానికిచేసినసేవలనుకొనియాడా రు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీపు కృష్ణ,నాగన బోయిన నరసింహారావు, మల్లారపుకొండా, మారా భత్తులస్వామి, దోమందుల వీరయ్య, మారాబత్తుల పురుషోత్తం, రాజారపు సాంబయ్య, గొల్లపుడియాకోబు,లక్ష్మయ్య, గంతాల శ్రీను తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీకి ఘన నివాళి అర్పించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 20 :** మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా బాలానగర్ డివిజన్లో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్. మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏ బ్లాక్ అధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. నాగిరెడ్డి కూడా పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రోడ్డు డైవర్షన్ పాయింట్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలి
- కలెక్టర్ జితేష్ వి.పాటిల్
- అత్యవసరమైతే వెంటనే 100కు ఫోన్ చేయండి
- ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాచలం ఆగస్టు 20 నవభూమి ప్రతినిధి:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉదృతంగా ప్రవహిస్తున్నది. కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ శాఖ లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పాయింట్ ను తనిఖీ చేసి, ఒకవేళ గోదావరి ఉధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం భద్రాచలం వద్ద కరకట్టపై నుండి గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు. భద్రాచలం పట్టణవాసులతో పాటు పరిసర లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అక్కడ విధులలో ఉన్న ఎన్డీ ఆర్ ఎఫ్ మరియు డి డి ఆర్ ఎఫ్ బృందాల అధికారులకు కూడా పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.









# రెవిన్యూ కాలనీలో పడకేసిన పారిశుద్ధ్యం

- పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ఫలితం ఆస్పత్రి పాలవుతున్న జనం
- రెవెన్యూ కాలనీలోని మురుగు నీటిని తొలగించకపోతే పంచాయతీ కార్యాలయం ముట్టడిస్తాం
- సిపిఎం ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనయాత్ర

**భద్రాచలం ఆగస్టు 20నవభూమి ప్రతినిధి:** పట్టణంలోని నడిబొడ్డున ఉన్నటువంటి రెవెన్యూ కాలనీలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ఫలితంగా పారిశుద్ధ్యం పడకేసి ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రి పాలవుతున్నారని వెంటనే రెవెన్యూ కాలనీలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐఎం 11వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ కాలనీలో నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా కాలనీలోని ఐదవ వీధిలో మూడు నెలల క్రితం పంచాయతీ అధికారులు రోడ్డు మరమ్మతుల కోసం తోలిన గ్రావెల్ మట్టిని చదును చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన ఫలితంగా ఊర్లోని మురుగు నీరు అంత వీధిలోకి చేరడంతో దోమలు పందులు స్వైర్విహారం చేస్తూ స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అక్కడ ప్రజలు సిపిఎం నాయకుల వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారికి కూతవేటు దూరంలో ఉన్న రెవెన్యూ కాలనీ మురికివాడను తలపిస్తుంది అంటే పట్టణంలోని శివారు ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఓవైపు వర్షాలు వరదలతో సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటే పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటమే కాకుండా ఇటువంటి సమస్యలకు వారే కారణమవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మూడు నెలల క్రితం గ్రావెల్ మట్టిని తోలిన పంచాయతీ అధికారులు ఇప్పటివరకు చదువు చేయకపోవడం వల్లనే ఈ ప్రాంత ప్రజలు రోగాల బారిన పడుతున్నారని దీనికి పంచాయతీ అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. రెండు రోజుల్లో రెవెన్యూ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించి పారిశుద్ధ్యపానులు చేపట్టకపోతే స్థానిక ప్రజలతో పంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్రలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, శాఖ కార్యదర్శి పుణ్యవతి, నాయకులు రౌతు గణపతి, గుండ్ల రాణి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఎర్రంశెట్టి పూర్ణిమ, స్థానిక నాయకులు సూరమ్మ, సావిత్రమ్మ, రాజ్యలక్ష్మి, మణమ్మ, సరిత, శ్రీను బాబు పాల్గొన్నారు





## ములుగుమాడులో గోడ గడియారాలు, సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ





**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 20 :** మండల పరిధిలోని ములుగుమాడు గ్రామంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటంతో ఉన్న గోడగడియారములను గ్రామమాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ ఆధ్వర్యంలో బుధ వారం పంపిణీ చేశారు.ఇటీవల గ్రామానికి చెందిన పేదకుటుంబానికిచెందినబండారు పాపారావు అనే వ్యక్తికి కుడికాలుకి వ్యాధి సోకి తీవ్ర అనారోగ్య సమస్య ఏర్పడింది. ఒక ప్రముఖ ఆసుపత్రి నందు గ్రామానికి చెందిన గంటా శ్రీనివాసరావు తిరుపతమ్మ చేయూతతో శస్త్రచికిత్స జరిపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సాయంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కు గంటా శ్రీనివాస రావు,తిరుపతమ్మ చేతుల మీదుగా పాపా రావుకు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు 20 నవభూమి:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వనమా గాంధీ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ యువ ప్రధానమంత్రిగా ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారన్నారు సమాచారం సాంకేతిక రంగంలో నూతన మార్పులు తీసుకువచ్చి విద్యార్థులు యువతకు కొత్త అవకాశాలు అందించారన్నారు. ఆయన కలలే నేటి డిజిటల్ భారతానికి బలమైన పునాదిగా మారాయన్నారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధికి పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోసపాటి రాంబాబు, ఇనుగంటి ప్రసాద్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కారం శివ, వనమా శీను, వేముల నడిపి, రమేష్, బజార్, వెంకటేశ్వర్లు, చిరంజీవి, కొత్తగూళ్ల సీతయ్య, కొత్తగూళ్ల మహేష్, సతీష్, మహేష్, కంచర్ల రాఘవ, చేపూరి భాస్కర్, దోసపాడు శంకర్రావు, గొల్ల శీను, వెంకట్రావు, అభిమానులు కార్యకర్తలు వివిధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు



**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 20 నవభూమి:** ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా వైద్యాధికారి ఆధ్వర్యంలో అశ్వారావుపేట రూరల్ వైద్య సిబ్బంది అశ్వారావుపేట లోని మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల పాఠశాలలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ఒకవేళ నీరు బయటకు పోనట్లయితే ఆయిల్ బాల్స్ తయారు చేసి, నిల్వ నీటిలో వేయాలని సూచించారు. మొదట ఈ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోదకాలు వంటి వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. మొదట మలేరియా చెడు గాలి వల్ల వస్తుందని నమ్మే వారని, కానీ ఇది దోమల వల్ల వస్తుందని, హైద్రాబాద్ లో సైన్యంలో పనిచేస్తున్న సర్ రోనాల్డ్ రాస్ అనే మిలటరీ వైద్యాధికారి కనుగొనడం జరిగిందని, అతనికి 1902 లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందని తెలిపారు. మలేరియా దోమలు రాత్రి పూట, డెంగ్యూ దోమలు ఉదయం పూట కుడతాయి అని, కనుక అవి కుట్టకుండా ఉండాలంటే దోమతేరలు వాడాలని, ఇంటి చుట్టువాడి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, పాత టైర్స్, తాగి పడేసిన కొబ్బరి బొండాలు లేకుండా చూసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీవిద్య, ఎం ఎల్ ఎచ్. పి ఉషా, స్టాఫ్ నర్స్ జ్యోతి, ఆశాలు ఝాన్సీ, విష్ణుకుమారి పాల్గొన్నారు.

## అశ్వారావుపేట క్యాంపు కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 20 నవభూమి:** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ యువ ప్రధానమంత్రిగా ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారన్నారు. సమాచారం సాంకేతిక రంగంలో నూతన మార్పులు తీసుకువచ్చి విద్యార్థులు యువతకు కొత్త అవకాశాలు అందించారన్నారు. ఆయన కలలే నేటి డిజిటల్ భారతానికి బలమైన పునాదిగా మారాయన్నారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధికి పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రరావు, నండ్రు రమేష్, కంచర్ల బాబి, సురానేని ఫణినాగు, జిలుగు రవి, దండబత్తుల నరేష్, గడ్డం ప్రవీణ్, ముల్లగిరి కృష్ణ, దారా రవి, గుమ్మల గోపి, నార్లపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాహూల్‌ను ప్రధాని చేయటమే రాజీవ్‌కు ఘన నివాళి

■ **కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు**



**జూలూరుపాడు, ఆగస్ట్ 20 (నవ భూమి ప్రతినిధి)** భారత దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘన నివాళి నివాళులర్పించారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి పై ఆయన విగ్రహానికి వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ భారత దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా నిలిపి సమాచార రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన ఖ్యాతి రాజీవ్ కే దక్కిందన్నారు. తన తల్లి ఇందిరా గాంధీ హత్యానంతరం క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాన మంత్రి గా భాద్యతలు చేపట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేసుకున్నారు.దేశం కోసం తీవ్ర వాదుల చేతిలో తాను బలిదానం అర్పించారని ఆవేదన వ్యక్తంచేశారు.దేశం కోసం భర్తను కోల్పోయిన సోనియా గాంధీ ఆ తర్వాత పార్టీ పగ్గాలు చేబూని పదేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చి ఆర్థికవేత్త స్వర్గీయ మన్మోహన్ సింగ్ ను ప్రధాన మంత్రిని చేసి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేవిధంగా కృషి చేశారని, చివరకు సోనియా గాంధీ ధృఢ సంకల్పంతో తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని తెలిపారు. అందుకు కృతజ్ఞతగా తెలంగాణ ప్రజలు దశాబ్ద కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని తెలంగాణ ప్రజల సమయస్ఫూర్తి ని అభినందించారు. రాబోయే రోజులలో రాహుల్ గాంధీని ప్రధాని గా గెలిపించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్య క్రమంలో రామిశెట్టి నాగేశ్వర రావు,రాంబాబు, కొండెం జోగారావు, రంగా రావు, అచ్చయ్య, మందా కిషోర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మాడుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ రంగ సంస్కరణలకు ఆద్యుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 20 :** ఐటీ రంగంలో సంస్కరణలకు ఆద్యుడు దివంగత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అని టిపిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం బాలానగర్ మూసాపేట్, కెపిహెచ్బీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఐటీ రంగంతో పాటు పాలనలోను సాధారణ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా విస్తృతమైన సంస్కరణలు చేపట్టిన గొప్ప నాయకుడు. నేటి యువత ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా డివిజన్ అధ్యక్షురాలు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, మైనారిటీ విభాగం, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తూత కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ

- రూ.5 లక్షల చెక్కును కుటుంబానికి అందజేసిన జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా
- తూత నాగమణి చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు







**దమ్మపేట ఆగస్టు 20 నవభూమి:** తెలంగాణ ఉద్యమ కారిణి తూత నాగమణి దశదిన కర్మలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు, అశ్వారావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ, దిండిగల్ రాజేందర్ తదితర నేతలతో కలిసి పాల్గొని తూత నాగమణి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబానికి అందజేయమని పంపిన రూ.5 లక్షల చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నాగమణి చేసిన కృషి మరువలేనిదనీ, అక్కచెల్లెమ్మలందరికీ ఆమె ఆదర్శమని, తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని, వారి చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఆశయమనేదు గొప్పదని, ఆ ఆశయం కోసం కొట్లాడినవారు గొప్పవాళ్ళని, ఆ గొప్పవాళ్ళల్లో మన నాగమణి అక్క ఉన్నారనీ చరిత్రలో నిలిచిపోతారనీ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు మాట్లాడుతూ నాగమణి ప్రతి ఉద్యమంలో ముందుండేవారనీ, పోరాటాలే తెలంగాణను తెచ్చాయని. ఇలాంటి ఉద్యమ నాయకురాల వల మన కల నెరవేరిందనీ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాగమణి లేకపోవడం పార్టీకి చాలా పెద్ద లోటు అని, కానీ ఆమె చేసిన సేవలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయనీ. బిఆర్ఎస్ పార్టీ తరపున కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, రావు జోగేశ్వర రావు, దొడ్డ రమేష్, యుఎస్ ప్రకాష్ రావు, కాపు సీతామహా లక్ష్మీ,సింధు, రాజు గౌడ్, సున్నం నాగమణి, దారా యుగంధర్, అంకత ఉమా మహేశ్వరరావు, డాక్టర్ భూక్యా ప్రసాద్, మోహన్ రెడ్డి, రావుల శ్రీను, జలగం వాసు, గాజుబోయిన ఏసుబాబు, బుడే, పాకనాటి శ్రీను, నారం శేఖర్, మండవ సత్య, గుమ్మడపు విష్ణు, వల్లేపు నాగేశ్వరరావు, కుకలకుంట కిషోర్, భారత రాంబాబు, అనుదీప్, వేంపాటి భారత్, అబ్దుల్ జిన్నా, కునుసోతు చిట్టిబాబు, యాట్ల వెంకమ్మ, నల్లపు నాగేంద్ర రావు, శ్రీను, రాజు తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

**విజయపురి, న్యూ విజయపురి కాలనీలో రూ.కోటిన్నరతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు**

**పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ డివిజన్ విజయపురి కాలనీ,న్యూ విజయపురి కాలనీలో రూ.కోటి 50 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నల గౌడ్, రాములు,శ్రీపతి నరేందర్ రెడ్డి, మాధవరెడ్డి, నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి,మధు, జంగారెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, తుమ్మల దేవి రెడ్డి,భీమ్ సేన్, మోహన్ నాయక్,సల్ల ప్రభాకర్ రెడ్డి,ఈగ అంజయ్య, సుదర్శన్,బొడిగ మల్లేష్, ఉమారాణి, రాణి, శివయ్య, గర్దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాంత్ రెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్ -నవభూమి:** రామంతాపూర్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా జరిగినశోభాయాత్రలో విద్యుత్ ప్రమాద ఘటనలో చనిపోయిన రామంతపూర్ శారద నగర్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం అంతిమయాత్ర సందర్భంగా భౌతిక గాయానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఉప్పల్ కాంగ్రెస్ నేతలు పరామర్శించి సానుభూతి తెలిపారు.శ్రీకాంత్ రెడ్డి భౌతిక గాయానికి నివాళులర్పించి వారి ఆత్మకు చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్, రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడిపోయిన గిరిబాబు, సుర్వి మురళి గౌడ్ ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్, నాయకులు పబోజు బిక్షపతి చారి తదితరులు పాల్గొని శ్రీకాంత్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరామృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 20 :** తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావుల ఆధ్వర్యంలో బుధవారం లబ్ధిదారులకు అందచేసారు.ముందుగా రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. మండలపరిధిలో 13లక్షల,71వేల,5 వందల రూపాయలు విలువైన చెక్కులను అందించారు. బని గండ్లపాడుగ్రామానికి చెందినశీలం అనిత కు 40 వేలు,కర్నాటి రామకృష్ణ రెడ్డికి 60 వేలు,తలపురెడ్డి రామిరెడ్డికి 60 వేలు, బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికిచెందిన వేమి రెడ్డి క్రిష్ణారెడ్డికి10 వేలు,పెసరమల్లి ప్రశాంత్ కు60వేలు, గద్దల రాజుకు14.500 రూపాయలు, మల్లారపు శ్రీనివాసరావు 60 వేలు,లక్ష్మీపురం గ్రామానికి చెందినమిర్యాల లక్ష్మయ్యకు 60 వేలు,మామునూరు గ్రామానికిచెందిన శీలంశివారెడ్డికి60 వేలు ,మీనవోలు గ్రామానికి చెందిన గంగినేని సుబ్బారావు 25 వేలు,పెద్ద గోపవరం గ్రామానికి చెందిన కుడుముల భారతికి 15 వేలు, వేమిరెడ్డి గోపాల్ రెడ్డికి 50 వేలు, రేమిడిచర్ల గ్రామానికి చెందిన నాగిరెడ్డి మమతకి 60 వేలు,ఎర్రుపాలెం గ్రామానికి చెందిన బుర్ర దుర్గమ్మకు60 వేలు,బుర్ర కృష్ణారావుకు 23 వేలు,ఎలకపాటి గణేష్ 60వేలు,కుందవరపు కృష్ణకు 37,500 రూపాయలు,ములుగుమాడు గ్రామానికి చెందిన బండారు పాపారావు 42,500 రూపాయలు, సక్కన వీడు గ్రామానికి చెందిన గంధసిరి శ్రావణికి 44,500 రూపా యలు, రామన్నపాలెం గ్రామానికి చెందిన శెట్టిపల్లి రామకృష్ణ 32,500 రూపాయాలు ,ఎర్రుపాలెం గ్రామానికి చెందిన షేక్ నజీర్ 54 వేలు,షేక్ మున్నీ 30 వేలు,వేమిరెడ్డి చిన్న నాగిరెడ్డి 60 వేలు,కండ్రిక గ్రామానికి చెందిన వేజెండ్ల ప్రభావతి60వేలు,జమలా పురం గ్రామానికి చెందిన దేవభక్తుని శేష గిరిరావు 50 వేలు,బంజారకు చెందిన ఎరువు సుబ్బారెడ్డి11,500 రూపాయలు, భీమవరంకుచెందిన శీలంకావ్య 25 వేలు ,దోమందుల లక్ష్మయ్యకు 37,500 రూపా యలు, చొప్పకట్లపాలెంకు చెందిన నరాల ప్రభాకర్రెడ్డి27,500రూపాయలు,కమ్మం పాటి విస్వార్ధన్ 28 వేలు,కొత్తపాలెంకు చెందిన పోచేపల్లి హేమంత్ 25 వేలు, తక్కెళ్ళపాడుకుచెందిన మన్నెపల్లి సాంబ శివరావు 60 వేలు,వెంకటాపురంకు చెందిన షేక్ నాగమణి 28,500 రూపాయలు విలువగల చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, శీలం శ్రీనివాసరెడ్డి,అనుమోలుకృష్ణారావు ,కడియం శ్రీనివాసరావు,కంచర్ల వెంకట నరసయ్య,లక్ష్మణరావు,మార్కెట్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు, యూత్ కాంగ్రెస్,తదితరులు పాల్గొన్నారు.